సూర్య
ఆదివారం15 డిసెంబర్ 2024

# ప్రపంచంలో అత్యున్నత స్థానాల్లో భారతీయులు





**-విద్య, వైద్య రంగంలో ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదు**

**-ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కార్పొరేట్ పాఠశాల - విద్యార్థులతో పోటీపడే రోజులు రావాలి**

**-రాష్ట్ర మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

ధర్మసాగర్ డిసెంబర్ 14 (మేజర్ న్యూస్) ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాలకు వివిధ స్థాయిలో భారతీయులు అత్యున్నత స్థానాల్లో కొనసాగుతున్నారని రాష్ట్ర మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ధర్మసాగర్ మండలం కరుణాపురం గ్రామంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ 11 వ వార్షికోత్సవ సందర్భంగా పాలమూరు యూనివర్సిటీ, కాకతీయ యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ గోపాల్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశానికి కడియం శ్రీహరి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. అదరహో ఆరోహన్ 20 24 11వ వార్షికోత్సవంలో ఆయన వివిధ అంశాలపై మాట్లాడారు. కడియం శ్రీహరి మాట్లాడుతూ ప్రపంచ చిత్రపటంలో అమెరికా దేశాధ్యక్షునికి  మన భారతీయుడు ప్రసంగం ఉపన్యాసాలు రాయటం హర్షనీయమని అన్నారు. దేశంలో చాలీచాలని చదువులతోనే అనేకమంది ప్రపంచంలోని ప్రముఖ కంపెనీలకు పని చేస్తున్నారని ఆయన గుర్తు చేశారు. మైక్రోసాఫ్ట్ సీఈవో ,గూగుల్ సీఈవో, అమెరికా డిఫెన్స్, రీసెర్చ్ ఇన్స్టిట్యూట్లో అనేకమంది భారతీయు లు అత్యున్నత స్థానంలో ఉన్నారని అన్నారు. చదువు సంస్కారం నేర్పటం తో పాటు ఉన్నత స్థానాలు చేర్చుతుందని విద్యార్థులు గుర్తించుకోవాలని ఆయన హితోపలికారు. తండ్రి స్థాపించిన పాఠశాల రాష్ట్రంలో 4వ స్థానంలో ఉందని నేడు ఆ పాఠశాలకు కొడుకులు సారధ్యం వహిస్తున్నారని రాష్ట్రంలో పాఠశాలను మొదటి స్థానానికి తీసుకురావాలని కడియం శ్రీహరి ఆకాంక్షించారు. భారతదేశానికి స్వతంత్రం వచ్చి 70 సంవత్సరాల పైబడే అయినప్పటికీ నాణ్యమైన వైద్యం, విద్య అందడం లేదని ఆయన విచారం  వ్యక్తం చేశారు. గతంలో డిగ్రీ ఉంటే ఏదో ఒక ఉద్యోగం వస్తుంది లేదా ప్రభుత్వ ఉద్యోగం సంపాదించాలనే ఆశలు ఉండేవని నేడు ఎంత మంచి డిగ్రీ ఉన్న వ్యక్తిగతంగా స్కిల్స్ లేకపోతే  ఉద్యోగం పోను బ్రతుకుతెరువు కూడా లేదని అన్నారు. తాను ఉమ్మడి రాష్ట్రం ఆంధ్రప్రదేశ్లో, నేడు తెలంగాణ రాష్ట్రంలో విద్యాశాఖ కు మంత్రిగా పనిచేసిన సమయంలో విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకై అనేక చర్యలు తీసుకున్నామని ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వపరంగా విద్యార్థులు కార్పొరేట్ స్థాయి విద్యను పేద విద్యార్థులకు అందించేందుకై వెయ్యికి పైగా గురుకులాలను ఏర్పాటు చేశామని అన్నారు. గురుకులాలతోపాటు,  కేజీబీవీ లు, మోడల్ పాఠశాలలు, ప్రభుత్వ హాస్టల్లో



నిర్వహించడంలో ముందున్నామని తెలిపారు. విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్ను పెంచాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా మరో విశిష్ట అతిథి మాజీ విసి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ అమెరికా దేశ అధ్యక్షుడైన జోబైడెన్ కు కరీంనగర్ జిల్లా హుజురాబాద్ ప్రాంతానికి చెందిన వినయ్ రెడ్డి ఉపన్యాసాలు వ్రాసే స్థాయిలో ఉన్నాడంటే దేశం గర్వపడే విషయమని అన్నారు. ప్రతి విద్యార్థి విద్యార్జన తో పాటు వ్యక్తిగత ప్రామాణికలు పెంచుకోవాలని విసి సూచించారు. డిపిఎస్ పాఠశాల కరస్పాండెంట్ రవికిరణ్ రెడ్డి మాట్లడుతూ పాఠశాలను స్థాపించి న పది సంవత్సరాల్లో విద్యార్థులు అత్యున్నత స్థాయిలో ఉన్నారని తెలిపారు. డిపిఎస్ కరుణాపురం విద్యార్థులు ఐఐటి, ఎన్ఐటి ,మెడికల్, ఎన్డీఏ, డిఫెన్స్ సీట్లను సాధించడంతో పాటు అనేక పోటీ పరీక్షల్లో అత్యున్నత స్థాయిలో ఉన్నారని ఈ పాఠశాల విద్యార్థి ఎన్డీఏ నావెల్ ఆఫీసర్గా ఎంపికయ్యారని ఆయన తెలిపారు. ఫుట్బాల్, వాలీబాల్ తదితర క్రీడల్లో సైతం రాష్ట్రంలో ఉన్నత స్థాయిలో ఉన్నారని తెలిపారు. పాఠశాల 11 వ వార్షికోత్సవం సందర్భంగా ఆయన ప్రారంభ ఉపన్యాసం చేస్తూ పాఠశాల జిల్లా స్థాయిలో నంబర్ వన్ గా ఉందని రాష్ట్రంలో నాలుగో స్థానంలో ఉందని ఆయన తెలిపారు. పాఠశాలలో ఉన్న సౌకర్యాలతో పాటు ఉన్నత విద్యను అభ్యసించిన ఉపాధ్యాయులు ఉండటం కళాశాల అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని ఆయన అన్నారు. విద్యార్థుల వ్యక్తిగత ప్రామాణికతలు పెంచడంతోపాటు పోటీ పరీక్షల్లో నెగ్గేందుకై  ప్రత్యేకమైన చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకులు రచనా రాజిరెడ్డి, ప్రిన్సిపల్ ఇన్నారెడ్డి, వైస్ చైర్మన్ రవికిరణ్ రెడ్డి, రాకేష్ రెడ్డి పాఠశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మన తెలంగాణ
అక్షరం సాక్షిగా ఇది ప్రజల పక్షం

# ప్రతి విద్యార్థికి చదువుతోపాటు నైపుణ్యం ఉండాలి

* ఢిల్లీ పబ్లిక్ స్కూల్ 11వ వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**మన తెలంగాణ/హసన్‌పర్తి :** ప్రతీ విద్యార్థికి చదువుతోపాటు నైపుణ్యం ఉండాలని స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శనివారం జరిగిన ఢిల్లీ పబ్లిక్ స్కూల్ వరంగల్ 11వ వార్షికోత్సవానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు విద్యార్థులు, పాఠశాల యాజమాన్యం ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఉమ్మడి వరంగల్ జిల్లాలో మెరుగైన విద్య అందించాలని 10 ఏళ్ల క్రితం ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ప్రారంభించారని ఈ సందర్భంగా ఢిల్లీ పబ్లిక్ స్కూల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచంలో అత్యుతన్నత స్థానాల్లో భారతీయులే ఉన్నారని చదువుతోపాటు నైపుణ్యం ఉంటే ఏ రంగంలో అయినా రాణించవచ్చన్నారు. గడిచిన 75 ఏళ్లలో విద్య, వైద్య రంగాల్లో ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదన్నారు. ఈ రంగాలు అభివృద్ధి చెందాలంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్ కేటాయింపులు చేయడం లేదన్నారు. విద్యతోపాటు అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కేయూ మాజీ వైస్ ఛాన్సలర్ గోపాల్‌రెడ్డి, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ఛైర్మన్ రాజిరెడ్డి, వైస్ ఛైర్మన్ రవికిరణ్‌రెడ్డి, ప్రిన్సిపాల్ ఇన్నారెడ్డి, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

అనుదినం... జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

# విద్యతోనే సమస్తం సాధ్యం : ఎమ్మెల్యే కడియం శ్రీహరి





**నవతెలంగాణ-ధర్మసాగర్**

విద్యుత్‌తోనే సమస్తం సాధ్యపడుతుందని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శనివారం మండలంలోని పెద్దపెండ్యాల ఢిల్లీపబ్లిక్ స్కూల్ వరంగల్ 11వ వార్షికోత్సవానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రతీ విద్యార్థికి చదువుతోపాటు నైపుణ్యం కూడా ఉండాలని అప్పుడే ఏరంగంలోనైనా రాణించగలుగుతారని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో మెరుగైన విద్య అందించాలని 10ఏళ్లక్రితం ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌ను ప్రారంభించి, విద్యార్థులకు చదువుతో పాటు అన్ని రంగాల్లో మంచినైపుణ్యం కలిగిన విద్యనందిస్తూ ముందుకు సాగుతున్నందుకు యజమాన్యాన్ని అభినందించారు. ప్రాథమిక విద్య సక్రమంగా అందించగలిగితే విద్యార్థులు ఏ రంగంలోనైనా రాణించవచ్చని తెలిపారు. రాష్ట్రంలో కొన్ని అంతరాయాల వల్ల దేశంలో విద్యపరంగా అసమానతలు ఏర్పడడంతో అందరికీ ఒకేరకమైన విద్య అందడం లేదని వెల్లడించారు. దీనిపై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టిసారించాలని ఆయన కోరారు. ప్రతి సమస్యకు దాన్ని ఎదుర్కొనే శక్తి కేవలంవిద్యతోనే పరిష్కారం లభిస్తుందని అన్నారు. భవితరాలు ప్రపంచంతో పోటీ పడాలంటే ఉన్నత ప్రమాణాలు కలిగిన విద్యను అందించాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం విద్యార్థులు పాఠశాల యజమాన్యం ఉపాధ్యాయులు ఆయనను సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ గోపాల్ రెడ్డి, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ చైర్మన్ రాజీరెడ్డి, వైస్‌చైర్మన్ రవి కిరణ్‌రెడ్డి, ప్రిన్సిపాల్ ఇన్నారెడ్డి, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ABN ఆంధ్రజ్యోతి

# నిరంతర ప్రయత్నమే విజయ రహస్యం



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న మాజీ వీసీ గోపాల్‌రెడ్డి

ధర్మసాగర్, డిసెంబరు 15 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థుల నిరంతర ప్రయత్నమే విజయ రహస్యమని మాజీ వీసీ వి.గోపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం ధర్మసాగర్ మండలం కరుణాపుర ఢిల్లీ ప బ్లిక్ స్కూల్‌లో నిర్వహించిన వార్షికోత్సవ రెండో రోజు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడారు. కలలు కనడమే కాదు వాటిని సాకారం చేసుకోవడానికి విద్యార్థులు నిరంతరం కృషి చేయాలన్నారు. విద్యార్థులు లక్ష్యాన్ని చేరుకోవడానికి ఉపాధ్యాయులతో పాటు తల్లి దండ్రులు కూడా క్రియాశీలక పాత్ర పోషించాలన్నారు.

పాఠశాల ఛైర్మన్ రవికిరణ్‌రెడ్డి మాట్లాడుతూ.. డీపీఎస్ వరంగల్ జిల్లాలో మొదటి స్థానంలో, తెలంగాణలో నాలుగోవ స్థానంలో, దేశంలో 47వ స్థానంలో నిలవడానికి కృషి చేసిన ఉపాధ్యాయులకు, తమపై నమ్మకం ఉంచిన తల్లిదండ్రులకు, పాఠశాల ప్రారంభం నుంచి ప్రోత్సహించిన గోపాల్‌రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సోషల్ మీడియా గురించి వైస్ ఛైర్మన్ రాకేష్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రస్తుత సమాజంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్య మొబైల్ ఫోన్స్, సోషల్ మీడియా ప్రధానమైనవి తల్లి దండ్రులు వాటిని పిల్లలను దూరంగా ఉండే విధంగా చూడాలన్నారు. అనంతరం విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకిం చారు.ఈ కార్యక్రమంలోప్రిన్సిపాల్ ఇన్నారెడ్డి, ప్రెసిడెంట్ రాజిరెడ్డి పాల్గొన్నారు.

# డి.పి.ఎస్ వరంగల్ 11వ వార్షికోత్సవంలో పాల్గొన్న ప్రొఫెసర్ వంగా గోపాల్ రెడ్డి



భారతశక్తి ప్రతినిధి, హనుమకొండ, డిసెంబర్ 16:పెద్దపెండ్యాల లోని డి.పి.ఎస్ వరంగల్ 11వ వార్షికోత్సవం 2 రోజు విద్యార్థుల ప్రదర్శనతో ఆకట్టుకుంది.హనుమకొండ లోని ప్రైమరీ బ్రాంచ్ తో సంయుక్తంగా నిర్వహించిన ఈ వేడుకలు ఎంతగానో అలరించాయి.చిట్టి పొట్టి చిన్నారుల నృత్య విన్యాసాలు తల్లిదండ్రులను అబ్బురపరిచాయి.ఈ సందర్భంగా డి.పి.ఎస్ పాఠశాల చైర్మన్ రవి కిరణ్ రెడ్డి మాట్లాడుతూ డి.పి.ఎస్ వరంగల్ 11 సంవత్సరాల ప్రస్థానాన్ని ప్రస్తావించారు.డి.పి.ఎస్ పూర్వ విద్యార్థుల సాధించిన విజయ పరంపరను వివరించారు. డి.పి.ఎస్ వరంగల్ ను వరంగల్ జిల్లాలో మొదటి స్థానంలో,తెలంగాణలో నాలుగవ స్థానంలో, దేశంలో 47 వ స్థానంలో నిలవడానికి కృషిచేసిన పాఠశాల ఉపాధ్యాయులకు, తమపై నమ్మకం ఉంచిన తల్లిదండ్రులకు,పాఠశాల ప్రారంభ దశ నుంచి ప్రోత్సాహం అందించిన గోపాల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ కాకతీయ పాలమూరు విశ్వవిద్యాలయాల ప్రొఫెసర్ వంగా గోపాల్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులకు భవిష్యత్తు దిశా నిర్దేశం చేశారు. కలలు కనడమే కాదు, వాటిని సాకారం చేసుకోవడానికి విద్యార్థులు నిరంతర సాధన చేయాలన్నారు. విద్యార్థులు ఎంచుకున్న లక్ష్యాన్ని చేరుకోవడానికి కేవలం ఉపాధ్యాయులే కాకుండా తల్లిదండ్రులు కూడా క్రియాశీలక పాత్ర పోషించాలన్నారు. అనంతరం పాఠశాల వైస్ ప్రెసిడెంట్ రాకేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలలో మొబైల్ ఫోన్స్,సోషల్ మీడియా ప్రధానమైనవని, తల్లిదండ్రులు వారి పిల్లలను ఈ రెండింటికీ దూరంగా ఉంచాలన్నారు.చివరగా పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అన్నారెడ్డి డీపీఎస్ పాఠశాల 2024-25 విద్యా సంవత్సరంలో వివిధ రంగాలలో పాఠశాల సాధించిన విజయాలను వివరిస్తూ,తెలంగాణ లోనే డి.పి.ఎస్ వరంగల్ ప్రథమ స్థానంలో నిలవడానికి అహర్నిశలు కృషి చేస్తామన్నారు.అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు తల్లిదండ్రులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రెసిడెంట్ రాజిరెడ్డి, ఉపాధ్యాయులు,సిబ్బంది తల్లిదండ్రులు,స్థానికులు పాల్గొన్నారు.